## లిఫ్ట్ ప్రమాదంపై వైద్యాధికారుల విచారణ

లిఫ్ట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఖమ్మం సిటీ, మార్చి 23 : ఖమ్మం నెహ్రూనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఇటీవల జరిగిన లిఫ్ట్ ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటనపై జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టారు. దీనిలో భాగంగా డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు తమ సిబ్బందితో కలిసి ఆదివారం ఆసుపత్రిని సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానిక వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎన్ని సంవత్సరాలుగా లిఫ్ట్ వాడుతున్నారు..? కంపెనీ వివరాలు, గతంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తాయా అనే కోణంలో ఆరా తీశారు. కేవలం సాంకేతిక లోపంతోనే ఘటన జరిగిందని గ్రహించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. అనంతరం లిఫ్ట్‌ను సీజ్ చేయడంతోపాటు ఆసుపత్రికి నోటీసు జారీ చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బీజేపీ మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

బోనకల్లు, మార్చి 23: దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉందని, బీజేపీ మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోనే పెద్దబీరవల్లి గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సభా వేదికపై భగత్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ. మతోన్మాదం పేరుతో బీజేపీ దేశంలో ఘర్షణలు సృష్టిస్తుందని విమర్శించారు. విద్య వైద్యం ఉచితంగా ప్రభుత్వం అందించాలని, కానీ పాలకులు పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పోతినేని సుదర్శన్, బుర్రి ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వర రావు, బండి పద్మ, మాదినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపా సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఏకగ్రీంగా ఎన్నికైన గోపా సంఘం నూతన కమిటీ

ఖమ్మం సిటీ, మార్చి 23 : గౌడ్ అఫీషియన్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్(గోపా) జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు గుడిద శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్‌లో జరిగింది. ఈక్రమంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా బోలగాని శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా గుండు యాదగిరిగౌడ్ నియమితులయ్యారు. ఎన్నికల సమన్వయకర్తగా న్యాయవాది బిచ్చాల తిరుమలరావు వ్యవహరించారు. మరికంటి వెంకటేశ్వర, కప్పుల మధు, బండి సామన్న, ఈడా శేషగిరి, జీవీ శ్రీనివాస్, ముద్దగాని రామ్మోహన్, చెక్కిళ్ల మధుసూధన్, అరమగాని వెంకన్న, బోడపట్ల వెంకన్న, కత్తి నెహ్రూ, మల్లయ్య స్వామి పాల్గొన్నారు.

## పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

ఖమ్మం, మార్చి 23 : ఖమ్మం నగరంలో నివసిస్తున్న పేదలకు జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 49, 60, 51, 68వ డివిజన్ల సీపీఐ సంయుక్త మహాసభ ఆదివారం ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మూడింట ఒక వంతు జనాభా ఖమ్మం నగరంలోనే నివసిస్తున్నారని, పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగాలని కోరారు. సమావేశంలో దండి సురేష్, మౌలానా, జానీ మియా, మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, నిర్మల, లక్ష్మీనారాయణ, వీరన్న పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన

ఖమ్మం రూరల్, మార్చి 23: ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. వివిధ ప్రాంతాల్లో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ హేమలత, ఆర్డీవో నర్సింహారావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ పి.రాంప్రసాద్, ఏడీఏ బీ సరిత, ఏవో ఉమానగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం

### ఖమ్మం సీపీ సునీల్ దత్ వేపకుంట్లలో పోలీసులు, వైద్యులకు ఫ్రెండ్లీ క్రికెట్

బౌలింగ్ చేస్తున్న సీపీ సునీల్ దత్

రఘునాథపాలెం, మార్చి 23 : నిత్యం విధి నిర్వహణలో సతమతమయ్యే పోలీసులు, వైద్యులు ఆదివారం క్రికెట్ ఆడుతూ రోజంతా సరదాగా గడిపారు. ఇందుకు రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల గ్రామం వేదికైంది. వేపకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పొట్లపల్లి రాజా ఆధ్వర్యంలో పోలీసులు వర్సెస్ డాక్టర్లకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీని ప్రారంభించారు. సీపీ సైతం బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఆకట్టుకున్నారు. పోలీసులు, డాక్టర్లకు మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించారు. మ్యాచ్ పూర్తయ్యేంత వరకు గ్రౌండ్‌లోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు, వైద్యులకు ఇలాంటి ఫ్రెండ్లీ క్రికెట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. స్నేహభావాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తుందన్నారు. ఈ పోటీలో డీసీపీ అడ్మిన్, డీసీపీ లా అండ్ ఆర్డర్, ఏసీపీ రాజిరెడ్డి, సైబర్ క్రైమ్ ఫణికుమార్, సీఐ ఉస్మాన్ షరీఫ్, బానుప్రకాశ్, శ్రీహరి, రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్సై సాగర్, ప్రవీణ్‌కుమార్, ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు అసాధారణ్, కూరపాటి ప్రదీప్, అనిల్, సురేశ్, రవి, ముష్షంత్, క్రికెట్ పోటీల కోచ్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ ధారా శ్యాం పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధులకు నివాళి

ఖమ్మం రూరల్, మార్చి 23: స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పిస్తూ సీపీఐ నాయకులు ఆదివారం సాయంత్రం ఏదులాపురం పట్టణంలోని వరంగల్ క్రాస్ రోడ్డులో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. దండి సురేష్, దండి రంగారావు, వెంపటి సురేందర్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, మార్చి 23: మండలంలోని తిరుమలాయపాలెం, కాకరవాయి, తెట్టెలపాడు గ్రామాల్లో ఆతదివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతిని సీపీఎం, సీపీఐ, సీపీఐ–ఎంఎల్ నాయకులు నిర్వహించారు. చిత్రపటాల వద్ద పూలు చల్లి నివాళులర్పించారు.

ఖమ్మం అర్బన్, మార్చి 23 : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగతసింగ్ 94వ వర్ధంతి సందర్భంగా నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. శివరామకృష్ణ, రామకృష్ణ, లక్ష్మన్, లోకేష్ పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: కాగడాల ప్రదర్శన

మధిర : సీపీఎం నాయకుల నివాళి

భగత్‌సింగ్‌కు నివాళి

ఖమ్మం అర్బన్, మార్చి 23 : భారత ఉపఖండాన్ని ప్రభావితం చేస్తూ ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజగురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో ఉద్యమించాలని పీడీఎస్‌యూ నాయకులు వెంకటేష్, రాకేష్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.

## కాంగ్రెస్ నాయకులవి ఉత్త మాటలే..

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర, మార్చి 23: కట్టలేరులో వారం రోజుల నుంచి నీళ్లు పారుతున్నాయి అని అనడం కాంగ్రెస్ నాయకుల ఉత్త మాటలేనని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తరు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కట్టలేరు సమీపంలో సాయిపురం రైతులు వరి సాగు చేశారని, ఆ పంటలకు నీరు రాక ఎండిపోతున్నాయన్నారు. ఈ పొలాలను పరిశీలించడానికి లింగాల కమల్‌రాజుతో పాటు నాయకులు వెళ్లినట్లు తెలిపారు. సాగు చేసిన వరి పైరు బీటల వారి ఉన్న విషయాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు పరిశీలించి వాస్తవాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. యన్నంశెట్టి అప్పారావు, గుగులోతు కృష్ణ నాయక్, ఆళ్ల నాగబాబు, వీరంశెట్టి సీతారామయ్య, పరిస శ్రీనివాసరావు, అబ్దుల్ ఖురేష్, చీదిరాల రాంబాబు లంకెమళ్ళ నాగేశ్వరరావు, షేక్ సైదా, నండ్రు తిమోతి పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

బోనకల్లు, మార్చి 23: గ్రామీణ వైద్యుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని కొండలరావు, బోయినపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ముష్టికుంట్లలో గ్రామీణ వైద్యుల సమస్యలపై జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. షేక్ హాస్సన్, ధనమూర్తి, గోపి, బాలు, గౌతమ్ పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ

కారేపల్లి, మార్చి 23: ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యావసర వస్తువుల సామగ్రిని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని గౌస్ నివాసంలో సుమారు 152 పేద ముస్లిం కుటుంబాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు, ముస్లిం పెద్ద మహమ్మద్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## కళాకారులకు పుట్టినిల్లు మధిర

మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

మధిర, మార్చి 23: కళాకారులకు పుట్టినిల్లు మధిర అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. ఆదివారం సీతారామాంజనేయ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఏకపాత్రాభినయ కళాపోటీలను మూడు రోజుల పాటు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మధిర ప్రాంతం కళాకారులకు పుట్టినిల్లుగా అభివృద్ధి చెంది ఎన్నో రాష్ట్రాల్లో కళా ప్రదర్శనలు చేసి బహుమతులు అందుకున్నారన్నారు. మడుపల్లి గోపాలరావు, నరసింహారావు, పడకంటి మురళీ, మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ, వడ్రన్నపు మధు, పల్లికంటి వెలసన్ పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లకు సన్మానం

సత్తుపల్లిటౌన్, మార్చి 23: అంతర్‌రాష్ట్ర దొంగను పట్టుకునే సందర్భంలో కత్తి పోట్లకు గురై కోలుకొని వచ్చిన కానిస్టేబుల్ నరేష్, అతనికి సహకరించిన కానస్టేబుల్ శ్రీనివాస్‌ను సత్తుపల్లిలోని కల్పతరువు రోడ్డులోని అవని వెంచర్ కుటుంబసభ్యులు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ.. దొంగను పట్టుకునేందుకు నరేష్ ప్రదర్శించిన ధైర్య సాహసాలను కొనియాడారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఇద్దరు కానిస్టేబుళ్లను అవని వెంచర్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సైలు రఘు, వీరేందర్, అశోక్, వెంచర్ పెద్దలు టీ.వీ.సుబ్రహ్మణ్యం, ప్రతాప్‌రెడ్డి, దురిశెట్టి శ్రీనివాసరావు, ప్రసాద్, అనిల్‌చౌదరి, రాంబాబు, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు నామినేట్ పదవులు ఇవ్వాలి

రఘునాథపాలెం, మార్చి 23 : బీసీల్లో అత్యధికంగా ఉన్న విశ్వబ్రాహ్మణులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అర్హులైన వారికి అవకాశం ఇవ్వాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరం 59వ డివిజన్‌లో జరిగిన సంఘం సమావేశంలో డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా ముమ్మడి రాజయ్య, కోశాధికారిగా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా అనుముల సోమేశ్వరరావును నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెంథోట సోమేశ్వరాచారి, ఉపాధ్యక్షుడు సదానందచారి పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

ఖమ్మం, మార్చి 23 : ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో 24వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటి పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్ స్పెషల్ కౌంటర్లు.. ఈ రెండు కార్యక్రమాల్లో అధికారులు నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

ఖమ్మం అర్బన్, మార్చి 23 : ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చావా దుర్గాభవాని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఖమ్మం నగరంలోని యూటీఎఫ్ భవన్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ఇంకా క్లియర్ చేయకపోవడం దారుణమన్నారు. ఏ రాష్ట్రంలోని లేనివిధంగా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. కార్యక్రమంలో రంజాన్, నాగేశ్వరరావు, రాంబాబు, షరీఫ్ పాల్గొన్నారు.

## ఉషు పోటీలకు జిల్లా క్రీడాకారులు

ఖమ్మం సిటీ, మార్చి 23: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్‌లో ఈ నెల 24వ తేదీ నుంచి 28 వరకు జరుగనున్న 8వ సీనియర్ పురుషులు, మహిళలు ఫెడరేషన్ కప్ ఉషు ఛాంపియన్‌షిప్ పోటీలకు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిత్యం సాధన చేస్తున్న నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరిలో పొడకంటి పవిత్రాచారి (మహిళా విభాగం, నాన్‌క్వాన్, నాన్–దావో), పీ సత్యజిత్ చారి (పురుషుల విభాగం, తైజిక్వాన్, తైజి జియాన్), బీ హర్షవర్ధన్ (పురుషుల విభాగం, సాన్. ద 50 కిలోలు), ఎస్ ఉదయ్‌కిరణ్ (పురుషుల విభాగం సాన్. ద 60 కిలోలు) ఉన్నారని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీ పరిపూర్ణాచారి తెలిపారు. ఆయా కేటగిరీల్లో పాల్గొను క్రీడాకారులను జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పోటీల్లో రాణించాలని, పతకాలు సాధించి ఖమ్మానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

## సీపీఎం నాయకుడు ముత్తయ్య మృతి

తిరుమలాయపాలెం, మార్చి 23: మండలంలోని పిండిప్రోలులో సీపీఎం సీనియర్ నాయకుడు కొర్ల ముత్తయ్య(80) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు దొండేటి ఆనందరావు, కాంపాటి బాబురావు, టెంకటి వెంకటేశ్వర్లు, అంగడి వీరస్వామి, పద్మనాభుల సుధాకర్, దొడ్డ లింగస్వామి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

## బైక్, ట్యాంకర్ ఢీ

సత్తుపల్లిటౌన్, మార్చి 23: సత్తుపల్లి పట్టణ శివారులోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద బైక్– ట్యాంకర్ ఆదివారం లారీ ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి సత్తుపల్లి నుంచి ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా బైక్ మొరాయించడంతో అదే సమయంలో గంగారం నుంచి సత్తుపల్లికి అతివేగంగా వస్తున్న ట్యాంకర్ లారీ ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## రైతు రుణమాఫీ హామీని నిలబెట్టుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

ఖమ్మం, మార్చి 23 : రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షలు పైన ఉన్న రైతులకు కూడా రుణమాఫీని వర్తింపజేస్తామని, రెండు లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని మిగిలిన మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించాలని ప్రకటించారని గుర్తుచేశారు. మంత్రి మాట విని అనేకమంది రెండు లక్షలపైన ఉన్న మొత్తాన్ని చెల్లించారని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు అన్నారు. ఇప్పుడు రెండు లక్షలు దాటిన రుణాన్ని చెల్లించమంటే ఎలా అని వారు ప్రశ్నించారు. రైతులు నష్టాల ఊబిలో కూరుకుని అప్పులపాలయ్యారని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.

## సీపీఎం నాయకుల రిలే దీక్ష

తిరుమలాయపాలెం, మార్చి 23: స్థానిక సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో సీపీఎం నాయకులు ఆదివారం తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కొమ్ము శ్రీను (మండల కార్యదర్శి), నెర్సుల వెంకటేష్, దాసరి మహేందర్, తుళ్లూరి నాగేశ్వరావు, మద్దినేని శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 26న వాటర్‌షెడ్ యాత్ర

ఖమ్మం, మార్చి 23 : ఏన్కూరు మండలంలో మార్చి 26వ తేదీన వాటర్‌షెడ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2.0 లో భాగంగా వాటర్‌షెడ్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. యాత్రలో భాగంగా వాటర్‌షెడ్ నిర్మాణ భూమి పూజ, మొక్కల పెంపకం, శ్రమదానం కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

కారేపల్లి, మార్చి 23: మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఏజీసీఎం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం ప్రాంగణంలో ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన అభయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దైవ వర్తమానికులు ఎం.ఏలియా ఆధ్వర్యంలో అభయ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో ప్రముఖ వైద్యులు సుదానా సిద్ధార్థ, పరకాల రాము గౌడ్, బాలకృష్ణయ్య గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.

## మాజీ మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన

కార్యకర్తలతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

ఖమ్మం, మార్చి 23: రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నియోజకవర్గంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. పలువురు బీఆర్ఎస్ నాయకులను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రఘునాథపాలెం మండలం చింతగుర్తి మాజీ సర్పంచ్ మెంటం రామారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనేటి విందుకు హాజరయ్యారు. అనంతరం మాజీ వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు తాతా వెంకటేశ్వర్లు, గణేశ్వరంలో బీఆర్ఎస్ నాయకుడు దుంప రవికి ఇంటికెళ్లారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలో శివాయిగూడెం మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్, టేకులపల్లిలో చిలకల వెంకటనర్సయ్య, తంగెళ్ల ఉపేందర్ ఇండ్లకెళ్లి వారిని పలుకరించారు. ఖమ్మం గట్టయ్యసెంటర్‌లో రిటైర్డ్ ఏఈ తెనాలి సుబ్బారావు తల్లి సుబ్బమ్మ ఇటీవల మృతిచెందగా వారి ఇంటికెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు పగడాల నాగరాజు, కూరాకుల నాగభూషణం, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, వీరూనాయక్, గుత్తా రవి, హరిప్రసాద్, మెంటం రామారావు, ప్రదీప్, పిన్ని కోటేశ్వరరావు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, దొంగల తిరుపతిరావు, సింహాద్రి, తుమ్మలపల్లి మోహన్ రావు, యాస రామారావు, సంగయ్య, హనుమంత్‌రావు, ఎల్లబాబు, గోవర్ధన్, అశోక్, దయాకర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుకు పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి మార్చి 23: బీఆర్ఎస్ మండల నాయకుడు కొత్త గుండ్ల అప్పారావు మామ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మండలంలోని వీ.ఎం.బంజర వారి స్వగ్రామంలో అప్పారావును పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కోటగిరి సుధాకర్‌బాబు, టీ.వీ.రామారావు తదితరులు ఉన్నారు.

### వెంకటేశ్వర్లుకు నివాళి

వేంసూరు, మార్చి 23: మండలంలోని లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వరరావు ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, పగుట్ల వెంకటేశ్వరరావు, కూసంపూడి రామారావు, దొడ్డ శంకర్‌రావు, నరుకుళ్ల శ్రీనివాసరావు, వల్లభనేని పవన్, కేశవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## కుట్టుమిషన్లు, తోపుడుబండ్లు పంపిణీ

కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు అందజేస్తున్న మేయర్

ఖమ్మం, మార్చి 23 : ఖమ్మంఅర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ప్రాంతాల్లో వరద ముంపునకు గురైన కుటుంబాలకు హెచ్ఎస్‌బీసీ నిర్మాణ సంస్థ ఆర్థికసాయంతో సుమారు వెయ్యి మందికి ఆదివారం కుట్టుమిషన్లు, తోపుడుబండ్లు అందించారు. వాటితోపాటు కూరగాయలు, పండ్లు, వేయింగ్‌మెషిన్, మెకానికల్ టూల్స్, ఎలక్ట్రిషన్ టూల్స్, వెల్డింగ్ టూల్స్, హోటల్ వాళ్లకు హోటల్ సామాగ్రి, టెంట్‌హౌస్ సామాను, ఫ్యాన్సీ ఐటమ్స్, ఫ్యాన్సీ షాప్ తదితర వాటిని ఖమ్మం నగర మేయర్ అందజేశారు. ఖమ్మం బైపాస్ రోడ్‌లో గల ఒక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి అబ్దుల్, ఆళ్ల అంజిరెడ్డి, సాయికిరణ్, లింగస్వామి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖమ్మం, మార్చి 23 : ఖమ్మం నియోజకవర్గంలోని పలువురికి మంత్రి తుమ్మల సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆదివారం సంబంధిత డివిజన్ కార్పొరేటర్లకు అందజేశారు. రూ.21.75 లక్షల విలువైన చెక్కులను